# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023

SANGAREDDY

పేజీలు : 12
PAGES




సిద్ధాపూర్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, దేవీప్రసాద్, బీఆర్‌ఎస్ నేతలు

# రెబెల్స్ గుబులు!

- కాంగ్రెస్, బీజేపీలో టికెట్ దక్కని ఆశావహులు రెబెల్స్‌గా పోటీకి సన్నద్ధం
- బుజ్జగింపులు, పదవులు ఎరవేసే పనిలో ఇరుపార్టీల పెద్దలు
- రెండు పార్టీల్లోనూ ప్రాధాన్యం దక్కని నేతలు కోవర్టులుగా మారుతారని టెన్షన్
- అభ్యర్థులను ప్రకటించి బీఫామ్‌లు అందజేసిన బీఆర్‌ఎస్
- ప్రచారంలోనూ దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ నేతలు
- పూర్తిగా అభ్యర్థులను ప్రకటించని కాంగ్రెస్, బీజేపీ



సెంటర్ స్ప్రెడ్‌లో..

కాంగ్రెస్, బీజేపీని రెబెల్స్ భయం వెన్నాడుతున్నది. ఎమ్మెల్యే టికెట్ ఆశించి దక్కని నేతలు రెబెల్స్‌గా బరిలో దిగుతారన్న భయాందోళనలు ఆయా పార్టీల పెద్దల్లో నెలకొంది. టికెట్ రాని ఆశావహులు, పార్టీలో ప్రాధాన్యం దక్కని నేతలు కోవర్టులుగా మారి పార్టీకి నష్టం చేకూరుస్తారన్న భయం కనిపిస్తోంది. సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఆర్‌ఎస్ బీఫామ్‌లను అందజేయడంతో వారు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు మాత్రం ఇప్పటి వరకు అభ్యర్థులను పూర్తిస్థాయిలో ప్రకటించ లేదు. సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. రెండు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వరుస ఓటములను చవిచూసింది. దీంతో ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చావోరేవోలా మారాయి. బలమైన అభ్యర్థులు బరిలోకి దింపాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నా.. పరిస్థితులు అనుకూలించడం లేదు. బీజేపీ తొలి జాబితాను రెండురోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. సంగారెడ్డి జిల్లాలోని అందోలు మినహా మిగతా అభ్యర్థులను తొలిజాబితాలో ప్రకటించే అవకాశం కనిపించడం లేదు. ఒకవేళ ఐదుస్థానాలకు అభ్యర్థులను ప్రకటించినా రెబెల్స్ భయం పీడించే అవకాశం ఉంది.

–సంగారెడ్డి,అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

8

# వికారాబాద్‌లో చెల్లని నోటు ఇక్కడ చెల్లుతుందా..!

- వికారాబాద్ బీజేపీ నాయకుడికి జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఇస్తే ప్రజలు నమ్ముతారా..
- స్థానికుడిగా అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి
- అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు
- కోహీర్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

వికారాబాద్‌లో చెల్లని నోటు ఇక్కడ చెల్లుతుందా అని జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం మండలంలోని సిద్ధాపూర్ తండా, సేడియగుట్ట తండా, గొటిగార్‌పల్లి, బడంపేట, పర్సపల్లి, ఖానాపూర్, కొత్తూర్ గ్రామాల్లో ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్, బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. వికారాబాద్ బీజేపీ నాయకుడిని తీసుకొచ్చి జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడం స్థానికులను అవమానించడమే అన్నారు. స్థానికుడిగా అందుబాటులో ఉంటా ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

- కోహీర్, అక్టోబర్ 19



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

2

# అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- నారాయణఖేడ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి
- మనూరు మండలం కమలాపూర్‌లో జోరుగా ప్రచారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉప్పరి(సగర) సంఘం నాయకులు



# మహిపాల్‌రెడ్డికే మా మద్దతు

- ఏకగ్రీవ తీర్మానం చేసిన ఉప్పరి(సగర)సంఘం
- మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిని సన్మానించిన ఉప్పరి సంఘం నాయకులు

2

# ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి
- గన్నీ బ్యాగుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి
- సంగారెడ్డి జిల్లాలో 208 కొనుగోలు కేంద్రాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్

2




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్